
ENTREPRENEURSHIP DEVELOPMENT CELL
GDC - JAMMIKUNTA
WORLD INNOVATION DAY
GPS Map Camera
Google
Jammikunta, Telangana, India
7FV9+9FP Jammikunta Telephone Exchange Office, Jammikunta, Telangana 505122, India
Lat 18.29337°
Long 79.469239°
21/04/22 12:13 PM

# కొలువులే లక్ష్యంగా

**నిరుద్యోగులకు ఉచిత శిక్షణ**

జమ్మికుంట, న్యూస్‌టుడే

కొలువులు సాధించటమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలకు కేంద్రమైన జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో కెరీర్-గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను చేపట్టారు. టీఎస్‌పీఎస్సీ గ్రూపు 2, 3, పోలీసులు నియామకాలు, పలు విభాగాల్లో ఉద్యోగాలు సాధించేందుకు 200 మంది శిక్షణ పొందుతున్నారు. వీరికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు సమాచారం, ఆయా అంశాలకు సంబంధించిన పీడీఎఫ్ ఫైళ్లను అందిస్తున్నారు. వాట్సాప్ గ్రూపులో ప్రత్యేక చర్చలు నిర్వహిస్తున్నారు. గత పది రోజులుగా ఇది కొనసాగుతుంది.

## నిపుణులు, అధ్యాపకులతో...

పోటీ పరీక్షలు రాసేందుకు వీలుగా శిక్షణకు ప్రత్యేక నిపుణులు, కళాశాల అధ్యాపకులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం, చరిత్ర, సైన్స్, కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్, ఆయా అంశాల్లో ప్రణాళికతో వివరిస్తున్నారు. కళాశాల పూర్వ విద్యార్థి, విద్యావేత్త డాక్టర్ పుల్లూరి సంపత్‌రావు తెలంగాణ ఉద్యమం, కరెంట్ అఫైర్స్‌తో పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. కళాశాలకు చెందిన ఐదుగురు అధ్యాపకులు శిక్షణ ఇస్తున్నారు. కోర్సు డైరెక్టర్‌గా, రాంమోహన్‌రావు, సమన్వయకర్తగా బి.సువర్ణ వ్యవహరిస్తున్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి...

**శ్రీకాంత్**



బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించేందుకు పోటీ పడుతున్నా. ఉద్యోగం సాధించాలంటే పోటీ పరీక్షలే కీలకం. స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఇస్తోన్న ఈ ఉచిత శిక్షణతో పలు విషయాలపై పట్టు సాధిస్తున్నా. కొత్త విషయాలు తెలిశాయి. ఉచిత శిక్షణ పేద విద్యార్థులకు ఫలితం ఉంటోంది. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించేందుకు అర్హత కోసం రోజూ రన్నింగ్ చేస్తున్నా.



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఇస్తోన్న ఉచిత శిక్షణ

## వాట్సాప్ గ్రూపుతో ఫలితం

**-అమూల్య, జమ్మికుంట**



ప్రభుత్వ కొలువు సాధించాలంటే ఎంత చదివినా, పోటీ పరీక్షలు రాసేందుకు పట్టు ఉండాలి. ఉచిత శిక్షణతో పేద విద్యార్థులు, నిరుద్యోగులకు ఫలితం ఉంటుంది. బి.జడ్.సి తృతీయ సంవత్సరం ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నా. ఏదైనా ప్రభుత్వ కొలువు సాధించేందుకు ఉచిత శిక్షణ పొందుతున్నా. కళాశాలలో ఇస్తున్న ఉచిత శిక్షణ, వాట్సాప్ గ్రూపుతో ఫలితం ఉంటోంది. గ్రూపులో పలు కొత్త విషయాలు తెలుస్తున్నాయి.

## సామర్థ్య పరీక్ష నిర్వహిస్తాం

**సుజాత, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల**

జమ్మికుంట



నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షలు రాసేందుకు చేపట్టిన ఉచిత శిక్షణకు మంచి స్పందన లభిస్తోంది. శిక్షణకు పలు అంశాల వారీగా నిపుణులు, అధ్యాపకులు చేయూత ఇస్తున్నారు. కళాశాల అధ్యాపకులు రాంమోహన్‌రావుకు వచ్చిన ఆలోచన, స్ఫూర్తితో ఉచిత శిక్షణను చేపట్టాం. శిక్షణ పూర్తయ్యాక వీరికి సామర్థ్య పరీక్ష నిర్వహిస్తాం. శిక్షణ మంచి ఫలితాలు ఇస్తుందని ఆశిస్తున్నా.

# ఉచిత శిక్షణ.. ఉద్యోగమే లక్ష్యం

- కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు శిక్షణ
- జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తరగతులు
- పేద విద్యార్థుల హర్షం



శిక్షణ తరగతుల్లో విద్యార్థులు

**జమ్మికుంట:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న నేపథ్యంలో యువత ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ఉన్నారు. అయితే పేద విద్యార్థులు శిక్షణ పొందలేక పోతున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఎలాంటి డబ్బులు తీసుకోకుండా శిక్షణ అందిస్తుండటంతో డబ్బులు పెట్టి పట్టణాల్లో కోచింగ్‌కు వెళ్లలేని వారికి మంచి అవకాశం లభించింది. టీఎస్‌పీఎస్‌సీ సిలబస్ బోధిస్తూ ఉద్యోగ సాధనకు బాటలు వేస్తుండటంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ప్రభుత్వ డిగ్రీ ,పీజీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.
- అధ్యాపకులు ఎం. రామ్మోహన్, డాక్టర్ పుల్లూరి సంపత్‌రావు, పి. శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కుమారస్వామి, ఆర్ . ఈశ్వరయ్య, కె. సుధాకర్, కెరియర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ సువర్ణ, గెస్ట్ ఫ్యాకల్టీ శిక్షణ ఇస్తున్నారు.
- ఏప్రిల్ 11 నుంచి 18 వరకు దరఖాస్తులు స్వీకరించారు. 18 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.
- 250 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 200 మంది తరగతుల హాజరవుతున్నారు. మరోవైపు ఆన్‌లైన్ ద్వారా 270 మంది తరగతులు వింటున్నారు.
- కళాశాల వేసవి సెలవులు పూర్తయ్యే వరకు శిక్షణ తరగతులు కొనసాగనున్నాయి.
- టీఎస్‌పీఎస్‌సీ సిలబస్ ఆధారంగా గ్రూప్స్, ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి బోధన చేస్తున్నారు.
- జనరల్ స్టడీస్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.
- వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేసి సిలబస్, మెటీరియల్ అందిస్తున్నారు.
- ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4గంటల వరకు తరగతులు
- వివిధ యూనివర్సిటీల నుంచి మెటీరియల్ సేకరించి, మోడల్ ప్రశ్నపత్రాలు వివరిస్తున్నారు. కళాశాల లైబ్రరీ వినియోగించుకునే సౌకర్యం కల్పించారు.

## పరిజ్ఞానం పెరుగుతుంది



పోటీ పరీక్షలకు శిక్షణ తరగతుల్లో విద్యార్థుల పరిజ్ఞానం పెరుగుతుంది. ఇతర విద్యార్థులు, అధ్యాపకులతో చర్చించే అవకాశం ఉంటుంది. విద్యార్థులకు గ్రంథాలయం అందుబాటులో ఉంది.

– డా.పుల్లూరి సంపత్‌రావు, విద్యావేత్త, జమ్మికుంట

## విద్యార్థులకు ఉపయోగం



పేద విద్యార్థులకు శిక్షణ ఉపయోగంగా ఉంటుందని, కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ద్వారా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. వలంటరీగా అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు భాగస్వామ్యమరు.

– పీడీ సుజాత, కళాశాల ప్రిన్సిపాల్, జమ్మికుంట

## ఉద్యోగం సాధిస్తా



కళాశాలలో శిక్షణ అందించడం బాగుంది. పట్టణాల్లో కోచింగ్ తీసుకోవడానికి డబ్బులు లేవు. తక్కువ సమయంలో ప్రిపేర్ అవుతున్నాం. ప్రత్యేక్ష శిక్షణతో చదివింది గుర్తుంటుంది. ఉద్యోగం సాధిస్తాను.

– రాజుల అర్పిత, బీఏ ఫైనల్ ఇయర్, జమ్మికుంట

## కానిస్టేబుల్‌కు ప్రిపేరవుతున్నా



కానిస్టేబుల్‌కు ప్రిపేర్ అవుతున్నాను. శిక్షణ తరగతుల్లో నోట్స్, ఏలా ప్రిపరేషనవ్వాలో అధ్యాపకులు బోధిస్తున్నారు. సొంతంగా చదువుకునే దానికంటే ఉచిత శిక్షణ ఉపయోగంగా ఉంది.

– లకిడే రాజు, బీకాం ఫస్టియర్, సైదాబాద్

సాక్షి కరీంనగర్
Fri, 29 April 2022
https://epaper.sakshi.com/c/67726583